క్లుప్తంగా

రేపు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

మిర్యాలగూడ : మండలంలోని అవంతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఈనెల 15న మార్కెట్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. గురువారం అవంతీపురం మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రమాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు వీరకోటిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వర్‌రావు, నాయకులు సేవ్యానాయక్, రామకృష్ణ, శ్రీనివాస్, సైదులుయాదవ్, బాబయ్య, శ్రీనివాస్‌గౌడ్, మర్రెడ్డి, భిక్షంగౌడ్, మల్లయ్యయాదవ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం

త్రిపురారం : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధన్యం ఇస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెన్నాయి పాలెం గ్రామ పంచాయతీలో సీడీపీ నిధుల నుంచి రూ.5లక్షలతో సీసీ రోడ్డు, రూ.3లక్షలతో రెండు హైమాస్ట్ లైట్లను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డిని ప్రజాప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామ రాజు, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, తిమరుమలగిరి మండల ఎంపీపీ భగవాన్ నాయక్, సత్యనారాయణ, భాస్కర్ నాయక్, సర్పంచ్ కోటిరెడ్డి, భరత్ రెడ్డి, అనంతరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, బండారు ప్రసాద్, నాగరాజు, నాగేందర్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు చేపట్టాలి

నిడమనూరు : ఓటరు జాబితాలో నూతన ఓటర్లను చేర్చడం, మృతి చెందిన వారిని తొలగించే ప్రక్రియ సత్వరమే చేపట్టాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నిడమనూరు తహసీల్దార్ కారాలయాన్ని సందర్శించారు. ఓటరు జాబితాలో మార్పు, చేర్పులకు సంబంధించిన వాటిని తప్పులు లేకుండా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రమీళ, ఆర్‌ఐ సునీత, వంశీ ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మాడుగులపల్లి : అక్రమంగా ఓ ఇంట్లో నిల్వ చేసిన 13.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కన్నెకల్లు గ్రామానికి చెందిన మహేష్ ఇంట్లో పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు పోలీసులకు సమాచారం అందింది. గురువారం ఉదయం పోలీసులు తనిఖీ నిర్వహించి 27బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కొంతకాలంగా మహేష్ పరిసర గ్రామాల్లో తక్కువ ధరకు బియ్యం కొని ఇంట్లో నిల్వ చేసి గుట్టుచప్పుడు కాకుండా ఇతర ప్రాంతాల్లో విక్ర యించి సొమ్ము చేసుకుంటున్నట్లు పోలీ సులు విచారణలో గుర్తించారు. నిందితుడిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉత్తమ వైద్యసిబ్బందికి పురస్కారాలు



ప్రశంసాపత్రాలతో వైద్యసిబ్బంది

త్రిపురారం : మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలోని పలువురు వైద్యసిబ్బంది జిల్లా ఉత్తమ వైద్యసిబ్బందిగా ఎంపికయ్యారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను త్రిపురారం పీహెచ్‌సీలో ఉత్తమ స్టాఫ్ నర్స్‌గా జి.సరిత, మల్టీపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్‌గా కె.కమలమ్మ, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్‌గా బి.జ్యోతి, ఆశా కార్యకర్తగా కె.క్రిష్ణకుమారిలకు గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవి, పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళం

పెద్దవూర : మండలంలోని పోతునూరులో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి సొంతంగా రూ.25వేల విరాళాన్ని గురువారం గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మదుర్గమ్మశ్రీను, ఎంపీటీసీ తరి లక్ష్మీవెంకటయ్య, నాయకులు పెండ్యాల వెంకటేశ్వర్‌రావు, జనార్ధన్‌రావు, రెడ్డి సుమలత, యాదగిరి, శ్రీనివాసచారి, కొండలరావు, రెడ్డి నర్సింహా, విజయ్‌కుమార్, శ్రీను, సైదయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన వలసాని నాగరాజు ఇటీవల గుండె పోటు మృతి చెందాడు. దీంతో స్థానికులతో సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ మృతుడు నాగరాజు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు . అలాగే మార్తి భరత్ రెడ్డి కుటుంబానికి రూ.5వేలు అందజేశారు.

ఆదర్శ గ్రామం.. శ్రీనివాసనగర్

- నాలుగేళ్లలోనే రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
- వివిధ కేటగిరీల్లో అవార్డులు
- గ్రామాభివృద్ధికి శ్రమిస్తున్న సర్పంచ్ వెంకటరమణ చౌదరి



శ్రీనివాస్‌నగర్‌లో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డు




మంత్రుల చేతులమీదుగా ఐఎస్‌వో అవార్డు అందుకుంటున్న సర్పంచ్ వెంకటరమణచౌరి

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టగా 2018 సంవత్సరంలో శ్రీనివాస్‌నగర్ నూతన గ్రామపంచాయతీగా ఏర్పడింది. సర్పంచ్‌గా భోగవెల్లి వెంకటరమణచౌదరిని గ్రామస్తులు ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న ఆయన ఊర్లోని యువకులను ఏకం చేసి ప్రతి పనిలో భాగస్వాములను చేస్తున్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి రెండు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. తడి, పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తను డంపింగ్‌యార్డులో నిర్మించిన రెండు కంపోస్ట్ పిట్స్‌లో వేస్తారు. దానిపై నీళ్ల చల్లి 30 – 40 రోజులు మాగబెడుతారు. దానికి కొంత మట్టిని చేర్చి అందులో వానపాములను ప్రవేశెపెడుతారు. అది 40 రోజులకు కంపోస్టు ఎరువుగా తయారవుతుంది. అనంతరం బయటకు తీసి బస్తాల్లో నింపుతారు. డంపింగ్‌యార్డులో తయారైన కంపోస్ట్ ఎరువును గ్రామపంచాయతీ పరిధిలోని హరితహారం, పల్లె ప్రకృతివనం మొక్కలకు వాడుతారు. మిగిలిన ఎరువును శ్రీనివాస్‌నగర్ బ్రాండ్‌తో 25కిలోల బస్తాను రూ.200 అమ్ముతున్నారు. 9 నెలల్లో ఎరువును విక్రయించగా రూ.1.05లక్షల ఆదాయం వచ్చినట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. గ్రామంలో సేకరించిన తడి చెత్త నుంచి కంపోస్ట్ ఎరువు తయారు చేస్తుండగా పొడి చెత్తను రీసైక్లింగ్ వారికి అమ్ముతున్నారు.

చేపట్టిన అభివృద్ధి పనులు ఇవీ..

- మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్, రెండు నూతన ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం, 5కి.మీ మేర అంతర్గత పైపులైన్ నిర్మాణం
- రూ.88లక్షలతో డ్రెయినేజీ నిర్మాణాలు పూర్తి
- రూ.10లక్షలతో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు
- రూ.12.60లక్షలతో వైకుంఠధామం నిర్మాణం
- రూ.20లక్షలతో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం
- వంద ఇళ్లకు మరుగుదొడ్డి సౌకర్యం కల్పించడంతో 2021 సంవత్సరంలో గ్రామపంచాయతీని ప్రభుత్వం ఓడీఎఫ్ ప్లస్‌గా ప్రకటించింది.
- రూ.8లక్షల వ్యయంతో 198 ఇంకుడుగుంతల నిర్మాణం
- మోడల్ స్కూల్‌లో రూ.6లక్షలతో గ్రౌండ్ ఫిల్లింగ్, క్లాస్‌రూమ్స్ ఫ్లోరింగ్, ల్యాబ్ నిర్మాణం.
- మోడల్ స్కూల్‌లో రూ.2.50లక్షల వ్యయంతో కిచెన్ షెడ్ నిర్మాణం.
- రూ.4లక్షల వ్యయంతో అంగన్‌వాడీ స్కూల్ బిల్డింగ్ మరమ్మతు, ప్రహరీ నిర్మాణం. అందులో టీవీ ఏర్పాటు చేసి డిజిటల్ గదిగా మార్చారు.
- రూ.3లక్షలతో గ్రంథాలయం ఏర్పాటు
- రూ.25లక్షలతో అతిథిగృహాన్ని నిర్మించారు. దానిని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా కూడా వినియోగిస్తున్నారు.
- రూ.3లక్షలతో ఓపెన్ జిమ్, రూ.4లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు
- రూ.70వేల వ్యయంతో ఈ-పంచాయతీ సేవలు
- రూ.2లక్షలతో గ్రామపంచాయతీ ఆఫీస్‌లో ఫర్నీచర్ కొనుగోలు.
- ప్రై మరీ స్కూల్‌లో రూ.లక్ష వ్యయంతో డెస్క్ బెంచీలు కొనుగోలు, రూ.30వేలతో పిల్లలకు షూస్, బ్యాగ్స్ అందజేత
- రూ.57వేలతో ఫాగింగ్ మిషన్ కొనుగోలు
- రూ.లక్షతో కంపోస్ట్ షెడ్ వద్ద అదనపు గది నిర్మాణం.
- రూ.1.70లక్షలతో గ్రామ పంచాయతీ బిల్డింగ్ పైన సోలార్ ప్యానెల్స్, రూ.2లక్షలతో సోలార్ మోటార్ ఏర్పాటు.
- రూ.1.50లక్షలతో మహిళలకు టైలరింగ్ శిక్షణ, ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ
- రూ.2.50లక్షల వ్యయంతో మహిళలకు మగ్గం వర్క్‌లో శిక్షణ ఇచ్చి ఉచితంగా మగ్గాల పంపిణీ.
- గుడ్ ఎకోఫ్రెండ్లీ హైస్‌కు ప్రతి సంవత్సరం రూ.10వేలు, అవార్డు అందజేత.



శ్రీనివాస్‌నగర్ గ్రామ వ్యూ

సేవే లక్ష్యంగా పనిచేస్తున్నా..



ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపడుతున్నా. ప్రభుత్వం అందించే సహకారంతోపాటు నా సొంత నిధులను ఖర్చు చేసి గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నా. గ్రామంలోని చిన్నారులకు ఉచిత డ్యాన్స్ శిక్షణ, యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలు, మహిళలకు మగ్గం, టైలరింగ్‌లలో ఉచితంగా శిక్షణ అందిస్తున్నాను. గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

– భోగవెల్లి వెంకటరమణచౌదరి, సర్పంచ్, శ్రీనివాస్‌నగర్



తడి చెత్త నుంచి తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన కంపోస్టు ఎరువుల బ్యాగులు

అవార్డుల పంట....

- 2021 పల్లెప్రగతిలో భాగంగా జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక.
- 2021లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాష్ట్రంలోని ఉత్తమ మూడు గ్రామపంచాయతీల్లో శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ ఎంపికైంది.
- 2022లో నేషనల్ అవార్డ్స్, మండల స్థాయిలో 9 విభాగాల్లో అవార్డు దక్కింది. జిల్లా స్థాయిలో ఆరు విభాగాలకు గాను ఆరు ఉత్తమ అవార్డులు పొందారు. రాష్ట్ర స్థాయిలో చైల్డ్ ఫ్రెండ్లీ విభాగంలో రాష్ట్ర ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది.
- నల్లగొండ జిల్లాలో ఐఎస్‌వో సర్టిఫికెట్ పొందిన ఏకైక గ్రామపంచాయతీగా గుర్తింపు పొందింది.

కమ్యూనిటీ భవనం నిర్మాణ బాధ్యత నాదే

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, చిత్రంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి

మిర్యాలగూడ టౌన్: విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి బాధ్యత నాదేనని ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం అద్దంకి–నార్కట్‌పల్లి ప్రధాన రహదారి వెంట చింతపల్లి రోడ్డులో విశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి తెలంగాణ శాసన సభ తొలి మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమికను పోషించిన వారిలో ప్రధాన వ్యక్తి సిరికొండ మధుసూధనాచారి అని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి మరో రూ.15లక్షలు, భూమి పట్టాను ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ స్పీకర్ మధుసూదనచారి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల అభిమానాన్ని ఎమ్మెల్యే భాస్కర్‌రావు చూరగొన్నాడన్నారు. తెలంగాణ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు మిర్యాలగూడలో యువ నేతగా నాగార్జునచారి ఉన్నాడని, త్వరలోనే ఐదైనా మంచి పదవి రానున్నదన్నారు. భవన నిర్మాణానికి గతంలో ఇప్పటికే తన నిధుల నుంచి 10లక్షలు ఇచ్చినట్లు మరో రూ.10లక్షలు కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ తన నిధుల నుంచి భవన నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. ముందుగా విశ్వబ్రహ్మణుల ర్యాలీ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి రాజీవ్ చౌక్ మీదుగా హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి చింతపల్లి బైపాస్ కార్పెంటర్ భవనం వరకు భారీ సాగింది. అదే విధంగా మధుసూధనచారికి ఎన్‌బీఆర్ పౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ ఘన స్వాగతం పలికారు. విశ్వబ్రహ్మణుల సంఘం రాష్ట్ర నేత అన్నభీమోజు నాగార్జునాచారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు స్రవంతి శ్రీనివాస్‌రావు, సంజాతనవాబు, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు యాదగిరిరెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ, సంఘం నేతలు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి



ఎన్‌వీటిని సన్మానిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

దేవరకొండ : ఎస్‌బీఐ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని దేవరకొండ ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ రవీంద్రనాథ్ సిబ్బందికి సూచించారు. గురువారం ఎస్‌బీఐలో విధులు నిర్వహిస్తూ 25 ఏళ్ల సర్వీస్‌ను పూర్తి పూర్తి చేసుకున్న బ్రాంచ్ ఉద్యోగి ఎన్‌వీటీని తోటి ఉద్యోగులు సన్మానించారు.

సీఎంఆర్ సరఫరాను వేగవంతం చేయాలి

నిడమనూరు: కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరాను వేగవంతం చేయాలని మిల్లర్లను అదనపు కలెక్టర్ ప్రభాకర్‌రావు గురువారం ఆదేశించారు. మండలకేంద్రంలోని పారబాయిల్డ్ రైస్ మిల్లులను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, డీఎస్‌ఓ వెంకటేశ్వర రావుతో కలిసి గురువారం తనిఖీ చేశారు. కస్టమ్ మిల్లింగ్ జరుగుతున్న విధానాన్ని రాఘవ రైస్ మిల్లులో పరిశీలించారు. డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు మండలకేంద్రంలోని హరికృష్ణ మిల్లును పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి, ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, కార్యదర్శి బాలకృష్ణ, ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తిరుమగిరి మండలంలోని నేతాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో తన క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలంతా కోరుకుంటున్నారని, నియోజకవర్గ ప్రజలందరు బీఆర్‌ఎస్ పార్టీకి అండగానిల వాలన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, తిరుమలగిరి మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య, ఎంపీటీసీ సలహాదారు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బిక్షానాయక్, మార్కెట్ డైరెక్టర్ రాంబాబు, పాపయ్య, మహిళా అధ్యక్షురాలు లక్ష్మమ్మ, వెంకటేశ్వర్లు, శాంతిబాబు, నాగయ్య, గమయ్య, వెంకటేశ్వర్లు, గురువయ్య, సైదులు ఉన్నారు.

అర్హులందరికీ పోడు హక్కు పత్రాలు అందించాలి



అన్నారం గ్రామంలో పోడు భూములను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ : సేద్యంలో ఉండి అర్హత కలిగిన రైతులందరికీ పోడు హక్కు పత్రాలు అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం మండంలోని అన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని గద్దగూడు తండాలో సేద్యంలో ఉన్న పోడు భూములను ఆయన పరిశీలించి మాట్లాడారు. 20ఏళ్లుగా సేద్యం చేస్తున్న రైతులకు ప్రభుత్వం పోడు హక్కు పత్రాలు అందించకపోవడం దారుణమన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతాంగం నుంచి దరఖాస్తులను స్వీకరించిన అధికారులు వాటిని ఆన్‌లైన్ చేయకపోవడంతో మండలంలో చాలామంది రైతులకు పట్టాలు అందక అన్యాయానికి గురయ్యారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ పోడు పట్టాలు అందించాలని లేనట్లయితే ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే దామరచర్ల మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు రంగారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి రవినాయక్, నాయకులు అప్పారావు, కాంతారెడ్డి, విజయ్, బాలునాయక్ కార్యక్రమంలో రెతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవినాయక్, వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్, సుబాని, శ్రీరాములు, సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విధులకు హాజరుకాని ఉపాధ్యాయుడు

కొండమల్లేపల్లి : మండలంలోని రమావత్‌తండా గ్రామపంచాయతీలోని మండల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వరిస్తున్న ఉపాధ్యాయుడు సెలవులపై వెళ్లి, తిరిగి సెలవులు ముగిసిన పాఠశాలకు హాజరుకావడం లేదు. ప్రస్తుతం ఆ పాఠశాలలో 2023–24 లో 28మంది విద్యార్థులు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఒకే గదిలో విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి బోధించడానికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఉపాధ్యాయుడు ఒక్కరు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నాడు. మరో ఉపాధ్యాయుడు బదిలీపై 2022లో ఇక్కడికి వచ్చి సెలవులపై వెళ్లాడు. అయితే అప్పటి నుంచి విధులకు హాజరుకావడం లేదు. ఈ విషయాన్ని ప్రతి నెలా పాఠశాలకు సంబంధించిన సమాచారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ద్వారా కాంప్లెక్స్ హెచ్‌ఎంకు, ఎంఈఓకు వెళ్తుంది. అటెండెన్స్ రిజిస్టర్‌లో అబ్సెంట్‌గా చూపిస్తున్నారు. అయితే ఆ ఉపాధ్యాయుడు విదేశాల్లో కొంతకాలం ఉండి తిరిగి వచ్చాక విధులకు హాజరుకావడం లేదనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఆ ఉపాధ్యాయుడు ప్రస్తుతం ఈ రాష్ట్రంలో ఉన్నాడా లేక విదేశాల్లోనే ఉన్నాడా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయంపై ఎంఈఓ మాత్యనాయక్‌ను వివరణ కోరగా ఆ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయుడు చేరిన కొద్ది రోజుల తర్వాత సెలవు పెట్టాడు. ప్రస్తుతం సెలవులు పూర్తయినప్పటికీ విధులకు రాకపోవడంతో అటెండెన్స్ రిజిస్టర్‌లో అబ్సెంట్ వేస్తున్నారని స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ద్వారా తెలుసుకున్నట్లు తెలిపారు. అలాగే డీఈఓ భిక్షపతి వివరణ కోరగా ఆ ఉపాధ్యాయుడి సరైన వివరాలు సేకరించి పాఠశాల విధులకు హాజరుకానట్లయితే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్‌దే



పెద్దవూరలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే భగత్, నాయకులు



దేవరకొండ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



మిర్యాలగూడ : అవంతీపురంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

దేవరకొండ : 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి రైతన్నల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ దేవరకొండ పట్టణంలోని బస్‌స్టాండ్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఎత్తివేతకు కుట్రలు చేస్తున్న కాంగ్రెస్‌పై రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహా, ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, జెడ్పీటీసీలు బాలు, అరుణసురేష్‌గౌడ్, నాయకులు యుగేందర్‌రెడ్డి, టీవీఎన్‌రెడ్డి, దస్రూ నాయక్, తిరుపతయ్య, దేవేందర్‌నాయక్, వెంకటేశ్వర్‌రావు, సర్వయ్య, ఉన్నారు.

రేవంత్‌రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

పెద్దవూర : వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ ఇస్తే సరిపోతుందని చెప్పిన టీపీసీసీ చైర్మన్ రేవంత్‌రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను జడ్చర్ల– కోదాడ జాతీయ రహదారిపై శవయాత్ర నిర్వహించి, గంటసేపు రాస్తారోకో చేపట్టి అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే భగత్ మాట్లాడారు. ఉచిత విద్యుత్‌పై విషం కక్కిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవినాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షుడు లింగారెడ్డి, నాయకులు బ్రహ్మారెడ్డి, మునిరెడ్డి, రామలింగయ్య, సైదులుయాదవ్, ఎస్‌కే.అబ్బాస్, పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రైతులకు మూడు గంటల విద్యుత్ అందిస్తామన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాగయ్య, దేవాలయ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాసర్‌రెడ్డి పాల్గొన్నారు.

చింతపల్లి : కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి రాష్ట్ర నాయకులు మోసపోవద్దని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకటంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, కృష్ణయ్య, చాంద్ పాషా, పాపయ్య, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

త్రిపురారం : రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ రేవంత్ రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసనగా సాగర్ రోడ్డుపై ధర్నా నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేందర్, శ్రవణ్ కుమార్, జానయ్య, వెంకటాచారి, కృష్ణ, పాల్గొన్నారు.

మాడుగులపల్లి : సాగుకు ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట గురువారం బీఆర్‌ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్ ఉన్నారు.

మిర్యాలగూడ : రైతు వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం మిర్యాలగూడ మండలం అవంతీపురం సబ్ స్టేషన్ ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకన్న, శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, నాయకులు వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా విషయంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పైపులైన్ నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు

అడవిదేవులపల్లి : యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌కు కృష్ణా నది నుంచి వేస్తున్న పైప్‌లైన్ పనుల్లో అసైన్డ్ భూములు కోల్పోతున్న రైతులు తమకు నష్ట పరిహారం చెల్లించిన తరువాతనే పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆ పనులను అడ్డుకుని ధర్నా చేపట్టారు. పట్టా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించి 30 ఏళ్లుగాసాగు చేసుకుంటున్న తాము భూములు కోల్పోవాల్సి వస్తుందని, ఇదే తమకు ఆధారమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల తహసీల్దార్ దేశ్యానాయక్, ఎస్‌ఐ హరిబాబులు ఆందోళన వద్దకు చేరుకొని వారం రోజుల్లో తమ సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరయ్య, ఆదినారాయణ, అజయ్, బ్రహ్మయ్య,పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్



ఆర్థికసాయం అందిస్తున్న పాండురంగారెడ్డి

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు 'బుసిరెడ్డి ఫౌండేషన్' అండగా ఉంటుందని ఆ ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలంలోని కొరివేనిగూడెం, పంగవానికుంట, మలిగిరెడ్డిగూడెం గ్రామాలకు చెందిన 9మంది నిరుపేద కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసి మాట్లాడారు. అదే విధంగా కొరివేనిగూడెం సర్పంచ్ వెంకట్‌రెడ్డి అభ్యర్థన మేరకు గ్రామ పంచాయతీ స్థల సేకరణ కోసం రూ. 50వేలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, ఉప సర్పంచ్ కమలమ్మ, నాయకులు చామల జయంత్ రెడ్డి, కోఆర్డినేటర్ లింగయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని శ్రీరాంపల్లి, అల్వాల, గరికేట్‌తండా, కీర్యాతండా, డొక్కలబాయితండా, జువ్విచెట్టుతండా, ఎల్లాపురం గ్రామాలలో బుసిరెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ పాండురంగారెడ్డి 40 మందికి రూ.5వేల చొప్పున రూ.2లక్షలు ఆర్థిక అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు బాణావత్ కైకాబిక్షనాయక్, సఫావత్ కోటమ్మ, జ్యోతిరామకృష్ణ, ఎంపీటీసీ రాకేష్, నాయకులు రాంరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కృష్ణానాయక్, బాలునాయక్, పాల్గొన్నారు.

చలానా కట్టి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

అడవిదేవులపల్లి : క్రమబద్ధీకరణ కోసం 59జీఓ కింద దరఖాస్తులు చేసుకున్న వారు చలానాను కట్టుకొని ఇల్లు, స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల తహసీల్దార్ దేశ్యానాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలో 59జీఓ కింద దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులతో మాట్లాడారు. చలానానను కట్టకుండా దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్నారు. సేవా కేంద్రాలకు వెళ్లి చలానాను కట్టి తహసీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి అమ్ముకోవడం, కొనుగోలు చేసుకునేందుకు పూర్తి హక్కుదారులు అవుతారన్నారు. ఆయన వెంట ఆర్‌ఐ ఠాకూర్ రామకృష్ణ, వీఆర్‌ఏ రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

దేవరకొండ : ఈనెల 22, 23 తేదీల్లో కరీంనగర్‌లో నిర్వహించనున్న అంగన్‌వాడీ అసోసియేషన్ రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండలో నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐసీడీఎస్‌లో పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు సమస్యలను ఎదుర్కొంటున్నారని, అదనపు పనుల వల్ల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ నాయకులు జె.జయ, ప్రభావతి, గోపిక, రెడ్డిబాయి, రమావెంకట్, పార్వతమ్మ, లలిత, రాములమ్మ, వెంకటరమణ, మంగ, పద్మావతి, సరోజ, జయమ్మ, ఎస్తేర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.